# మగలక్షణం

షణ్ముఖశ్రీ



అతను ఏం చేస్తుంటాడో తెలీదు కానీ, పొద్దున్నే వెళ్తాడు, రాత్రికి వస్తాడు. ఎవరన్నా అడిగితే ఏదో ప్రైవేట్ కంపెనీలో జాబ్ చేస్తున్నానని చెప్తాడు. పేరు గణపతి. పేరుకు తగినట్లే కొంచెం లావుగా, కాస్త పొట్టిగా, ఎర్రగా కుర్రతనంలో [illegible] వుంటాడు. ఏ పిల్లనయినా ఇట్టే ఆకర్షించే చక్కని క్రాపుంది. రోజూ సూర్యోదయానికి పూర్వమే ఊళ్ళోకి ఊరేగేవాడు. ఆనాడెందుకో ఆలస్యంగా లేచాడు. నిదానంగానే కాలకృత్యాలు తీర్చుకొని, గణపతి ధ్యానం పూర్తి చేసుకుని, డ్రస్ వేసుకుంటూ తల దువ్వుకుంటుండగా శరీరంలో అక్కడక్కడా చురుక్ చురుక్ మంటుంటే, అర్థంగాక దువ్వెన అద్దం మొహాన పడేసి, షర్టు గుండీలు విప్పి చూసుకుంటే చీమలు అతని బాడీ మీద దాడి చెయ్యసాగాయి. దాంతో హడలిపోయి తిరిగి డ్రస్ మార్చుకున్నాడు. ఇంటాయనకు అద్దెమీదున్న ప్రేమ ఇంటి మీద విసుక్కున్నాడు.

ఇంటాయన కృష్ణావతారంగారు ఏదో తరంగంలోని మొదటి చరణాన్ని ఆలాపిస్తూ, పెరట్లోని పూలను పూజకోసం కోసుకుంటున్నారు. ఆయన సతీమణి రుక్మిణమ్మగారు వంటింట్లోని గిన్నెలు, చెంబులు శబ్దాలు చేస్తూ వంట ప్రయత్నంలో హిందూస్థానీ గాత్రాన్ని గుర్తు



## ఫాంటా గర్ల్

*ఖండాలా గర్ల్ రాణీముఖర్జీ ఇంతకు ముందు పాపులర్ ప్రోడక్ట్స్‌లో మాత్రమే మోడలింగ్ చెయ్యడానికి ఒప్పుకునేది. కానీ, ఇండస్ట్రీలో రాణీముఖర్జీ మార్కెట్ డల్‌గా ఉండటంతో ఫాంటా యాడ్‌కు సైతం మోడలింగ్ చెయ్యడానికి ఒప్పుకుంది. ఇక నుంచి రాణీముఖర్జీ ఫాంటా గర్ల్‌గా మారి, మంచి పాపులారిటీని సంపాదించుకోనుంది. ఈ యాడ్ ఒప్పుకున్న తరువాత రాణికి మంచి అవకాశాలే వస్తున్నాయి. షారూఖ్‌తో, వివేక్ ఒబెరాయ్‌లతో నటిస్తూ ఈ బెంగాలీ భామ బిజీగా ఉంది.*

చేస్తున్నారు.

వాళ్ళమ్మాయి గుణవతి మాత్రం, ఆ పెరటిలోని ఆ గదిలోని ఆ గణపతి బయటకు వెళ్ళగానే, తడికలున్న స్నానమందిరంలో జలకాలాడాలని, తమ వంటింటి కిటికీలోంచి తొంగి తొంగి చూస్తోంది.

బయటకు పోదామనుకుంటూనే, గుణవతి చూస్తున్న వైపు కాకతాళీయంగా చూశాడు. అతనికేదో అర్థమైపోయినట్లనిపించింది. ఆమె చూట్టం కేవలం తననేగాని, మరోటందుకు కాదని రూఢీగా నమ్మాడు. ఇన్నాళ్ళూ తాను ఆమె హృదయాన్ని, మనసునూ అర్థం చేసుకోనందుకు లోలోన వందసార్లు తిట్టుకుంటూ బయటకు వెళ్ళడాన్ని విరమించుకొని, తిరిగి అద్దం ముందుకొచ్చి, అదేదో గ్రహం వక్రించినట్టుగా క్రాపును, మరోసారి దువ్వుకొని, నవ్వుకుంటూ మరొక్కమారు గుణవతి చూస్తున్న కిటికీ వైపు చూస్తూ తన కొయ్య కుర్చీలో కూర్చుండిపోయాడు.

ఎంతకూ అతను వెళ్ళడేమా అనుకుంటూ అతను ఈ మారు తన వైపు చూసినప్పుడు తాను స్నానం చేయాల్సిన విషయాన్ని చేతి సైగతో అతనికి వివరించింది గుణవతి. దాన్ని ఇంకొంచెం ఇంకో రకంగా ఆనందించిన అతను, ఆమె తనను నిజంగానే ప్రేమిస్తోందని, లేకపోతే అలాంటి సైగలు పట్టపగలే అంత పబ్లిగ్గా చేస్తుందా అని, తన రొట్టె విరిగి నేతిలో పడ్డట్టేననుకుంటూ, లొట్టలేస్తూ, గుడ్లప్పగించి, గుండ్రాయిలా చూస్తూ అలానే కూర్చున్నాడు.

ఇంతలో పూలు కోసుకుంటున్న కృష్ణావతారంగారు అతని గది దగ్గరలో ఉన్న మందారాల్ని కోసుకునేందుకు అటుగా వచ్చారు. కిటికీ లోంచి అదే పనిగా తన ఇంటివైపే చూస్తున్న అతణ్ణి చూసి "ఆ అబ్బాయి అలాంటి వాడు కాడే!" అనుకుంటూ అతని తలుపు తట్టారు. ఉలిక్కిపడి లేవడంలో జారిపడ్డ గణపతి, మెల్లగా లేచి తలుపు తీశాడు.

"ఏమోయ్ గణపతీ! ఏవిటీవేళ ఆఫీసులేదా? అదేమిటీ ఇంట్లో గూడా డ్రస్సులో కూర్చున్నావ్? బాడీ హీటెక్కిపోదూ!'' అంటూ నవ్వారు కృష్ణావతారంగారు లోపలికి రాకుండానే.


"ఆ! ఇదుగో వెళ్తున్నానండీ!'' అంటూ లేచాడు తాళం తీసుకొని.

"ఆఁ! అన్నట్లు నీతో ఓ మంచి ముక్క చెబుదామనుకుంటూనే మర్చిపోతున్నానోయ్!'' అంటూ ముక్కు దొప్పలనెగరేస్తూ, కను రెప్పల్ని టపాటపా కొట్టారు, సర్కస్‌లో బఫూన్ సబ్బు స్నానం చేసినట్లు.


ఆ మాటతో, ఒకవేళ ఆయనగారే తన కుమార్తెను తనకిచ్చి వివాహం చేయాలనే ఉద్దేశాన్ని ప్రస్తావించాలని వచ్చారేమోననుకొని ఉబ్బిపోతూ, ఆయన్ను లోపలికి వచ్చి కూర్చోమని, ఒకటే బలవంతం చేశాడు. ఆయన అసలే మడి కట్టుకోనున్నందువలన, ఎక్కడ పడితే అక్కడ కూర్చోవడం ఇష్టంలేక 'పరవాలేదులే' అంటూనే అక్కడే వున్నారు. ఆయన ఇబ్బందిని అర్థం చేసుకోవడానికి గణపతికి పెద్దగా శ్రమ కలగలేదు. అయితే ఆయన ఏం చెప్పడానికి వచ్చాడా అని ఆలోచించడానికి శ్రమపడుతున్నాడు. "ఏం లేదు నాయనా! మా అమ్మాయి గుణవతి పెద్ద మనిషై పద్దెనిమిదేళ్ళు నిండి వుంది'' అన్నారు సడెన్‌గా అదోలా ముఖం పెట్టి దిగులుగా.

ఆ మాటతో గణపతి బుర్ర గిర్రున తిరిగింది. గుణవతి పెద్ద మనిషై పద్దెనిమిదేళ్ళా? అయితే ఆ అమ్మాయి వయసు ఇప్పుడెంతయ్యుండాలి? ఆ అమ్మాయికి పద్దెనిమిదేళ్ళ కన్నా ఎక్కువ ఉండవే! అంటే పుడుతూనే పెద్ద మనిషైందా? అదెలా సాధ్యం? అయినా ఆ మాట ఆయన్ను అడగడం ఏం బావుంటుంది? అయినా తనూ ఏదో ఒకటి ఇప్పుడు మాట్లాడాల్సి వుంది కదా అని కొద్దిగా ఆలోచించాడు.

"దాందేముంది లెండి. కొంతమంది చిన్నప్పుడే అవుతారు. మరికొంతమంది పెద్దయ్యాక అవుతారు. కొందరు జీవితాంతం



**ఇటీవల చెన్నయ్‌లోని వరల్డ్ ఫ్రెండ్‌షిప్ సెంటర్ ఆధ్వర్యంలో జరిగిన 'మహాకవి సుబ్రహ్మణ్య భారతి' జయంత్యుత్సవాల సందర్భంగా 'మహాకవి భారతియార్ అవార్డును' అందుకుంటున్న పాత్రికేయురాలు పి. విజయకుమారి. శ్రీయుతులు శ్రీనివాస శాస్త్రి, ఎన్.కె.టి. ముత్తు వి.యం.కెలైనాయగం, ఎమ్. ఉదయకుమార్‌లని కూడా చిత్రంలో చూడవచ్చు.**



## డోంట్ కేర్

కరీనాకపూర్‌కు హిట్, ఫ్లాప్‌లతో పనిలేదుట. సినిమాలు వస్తే చేస్తాను లేకపోతే ఇంట్లో కూర్చుంటాను అంతేకానీ, సినిమాలు ఫ్లాప్ అయినాయని ఏడుస్తూ కూర్చోవడం నావల్ల కాదు అంటోంది. మీ సినిమాలు 'తలాష్', 'ఖుషీ' రిలీజ్‌కు రెడీగా ఉన్నాయి కదా ఎలా ఫీలవుతున్నారు అని అడిగితే, 'హిట్ అవ్వాలని దేవుణ్ని ప్రార్థిస్తున్నాను. నాకు హిట్, ఫ్లాప్‌ల గురించి దిగులు లేకపోయినా ఫిల్మ్ ఇండస్ట్రీకి ఉంటుంది కదా అందుకు' అని చెప్పింది.

అసలే కారు. ఏమిటో లేండి ఇదంతా ప్రకృతి ధర్మం. మనం కర్తలం కాదు సుమండీ!" అన్నాడు చివరికి వేదాంత ధోరణిలో.

"అయ్యో! అలా అనుకున్నావా! అదేం కాదు బాబూ! పెద్ద మనిషైన పద్దెనిమిదేళ్ళ పిల్లను ఇంట్లో పెట్టుకున్న తల్లిదండ్రుల మనసెలా వుంటుందంటావ్! ఏ అయ్య చేతిలోనో పెట్టి..." అని అంటుండగానే ఆయనకు తుమ్ము రావడంతో మధ్యలోనే ఆపేశారు.

"కన్ను మూయాలనుకుంటారు" ఆయన విడిచిన వాక్యాన్ని అతను పూర్తి చేశాడు అదే అయ్యుంటుందనుకొని. కృష్ణావతారం గారికి మరణ భయం ఎక్కువ కావడం వలన అలాంటి మాటలు వినడానికి మనసంగీకరించక అప్పటిదాకా సంభాషణను అంతటితో కట్టిపెట్టి ఊపిరి పీల్చుకుని వదిలి "నీకు టైమౌతోంది నువ్వెళ్ళు. మళ్ళీ ఇంకెప్పుడైనా అన్ని సంగతులూ మాట్లాడుకుందాం!" అంటూ చరచరా వెళ్ళిపోయారు.

"కృచ్చనే లేదు. తనతో వాళ్ళమ్మాయికి ముడిపెట్టాలనుకుంటున్నారు. అందుకే అన్ని సంగతులూ మాట్లాడుకుందాం అన్నారు. బహుశా కట్నం వగైరాలయివుండవచ్చు. సందేహం లేదు. అంతే!" అనుకుంటూ ఆనందంగా గదికి తాళం వేసి మరో మారు ఆ గుణవతి వైపు చూసి బయటకు నడిచాడు గణపతి.

"హమ్మయ్య!" అనుకుంటూ గుణవతి తడికల గదిలోకి దౌడు తీసింది స్నానానికి.


✻ ✻ ✻

గణపతి రోడ్డమ్మటే నడుస్తున్నాడే కానీ గమ్యం ఎక్కడికో తెలీదు. అతనిలో అన్నీ గుణవతిని గురించిన ఆలోచనలే చిగురిస్తున్నాయి. తాను సభ్యత కోసం ఇన్నాళ్ళూ ఆ అమ్మాయి వైపు కన్నెత్తి కూడా చూడకపోవడం ఎంత పొరపాటైంది. చేరువలో వున్న అదృష్టాన్ని కూడా చేతికి తీసుకోలేకపోయాడు. ఎంత అసమర్థత. పువ్వులాంటి ఆ పిల్ల నవ్వితేనే తాను కరిగిపోతున్నాడే? ఇవాళ నిజంగా ఎటువంటి సైగలు చేసింది. ఎలా చూసింది? ఈ రోజుల్లో మగవాళ్ళ కన్నా ఆడవాళ్ళే ఇటువంటి విషయాల్లో చాలా ఎడ్వాన్స్ అయ్యారని చెప్పడానికి ఈ ఒక్క ఎగ్జాంపుల్ చాలదూ. లవ్వును గురించి అడ్డమైన రాతలన్నీ చదివాడే కానీ ఇంత మటుకు ఏ అడ్డదారిలోనూ ఎవర్నీ లవ్ చేయలేదు. అయితే, ఆ మధ్య ఓ ట్రయల్ వేద్దామని చూశాడు. కానీ కుదరలేదు. బొద్దుగా, ముద్దుగా కోతి మామిడి కాయ ముఖంతో వున్న ఓ పొడుగాటి పిల్లవైపు, లవ్వు కళ్ళతో చూశాడు. ఆ పిల్ల "తమ్ముడూ కాస్త తప్పుకో" అంటూనే తన భుజం మీద చెయ్యివేసి, కొంచెం పక్కకు నెట్టి తన దారిన తాను పోయింది. పాపం ఆఫీసుకు టైమైంది కాబోలుననుకున్నాడు. అప్పట్నుంచీ తాను ఊళ్ళోని అమ్మాయిలందరికీ తమ్ముడని గ్రహించి, ఏ అమ్మాయి వైపు కన్నెత్తి చూడ్డానికి కూడా సాహసించలేకపోయాడు. అందుకే ఇన్నాళ్ళూ గుణవతి వైపు కూడా అంత విమర్శగా చూడలేకపోయాడు.

గుణవతి కూడా కొంచెం పొడుగే అయినా మరీ అంత అసహ్యమైన పొడుగు కాదు. వినాయక చవితికి, వినాయకుడి నెత్తి మీద ఎత్తుగా కట్టిన పాలవెల్లికీ, వినాయకుడికీ ఎంత ఎత్తో తనకూ గుణవతికీ ఎత్తులో అంతే తేడా వుంటుంది. ఇలా ఆలోచిస్తూ ఎలాగైనా ఎత్తు విషయం ఒకసారి తేల్చుకోవాలనుకున్నాడు.

✻ ✻ ✻

దాదాపు పదిరోజుల్నుంచీ ప్రయత్నిస్తూనే వున్నాడు. అయినా అటువంటి అవకాశం రాలేదు. ఒకనాడు అనుకోకుండా హైటు విషయాన్ని తేల్చుకోవడానికి ఓ చక్కని అవకాశం కలిగింది. ఎలాగైనా దీన్ని సద్వినియోగం చేసుకోవాలనుకున్నాడు. అతని గది పక్కనే ఆరేసుకున్న లంగా, జాకెట్టు తెచ్చుకునేందుకు అటుగా వచ్చింది గుణవతి. అది చూసిన గణపతి ఏమాత్రం ఆలస్యం చేయకుండా పరుగున వచ్చి, ఆమె పక్కనే నిల్చున్నాడు. ఆమె సిగ్గుతో తలవంచుకోగానే, అతనికి సరిగ్గా ఆమె తనంతే ఉన్నట్లనిపించింది. కొలతలు సరిపోయినయ్ అనుకున్నాడు. లోలోన సంబరపడిపోతూ, ఆలస్యం అమృతం విషయం అనుకుంటూ





## విడిపోయిన ప్రేమికులు

*మహిమా చౌదరి, లియాండర్ పేస్ విడిపోయారు. ఇది జరిగి చాలా కాలం అయిన మహిమా చౌదరి ఈ విషయాన్ని బయట పెట్టలేదు. పేస్‌కు తనకు మధ్య ఎలాంటి విభేధాలు లేవని, మహిమ అడ్డంగా వాదిస్తున్నా, నిజం మాత్రం అది కాదని తేలిపోయింది. ప్రేమ పెటాకులు అయిన తరువాతే మహిమ మళ్ళీ కెరీర్ మీద దృష్టిసారించడం మొదలుపెట్టింది. అయినా ఇది సినిమా తారలకు మామూలే కదా!*

వణుకుతున్న కంఠంతో "మిమ్మల్ని నే...ను...ప్రే...ప్రే...ప్రే...మిస్తున్నాను" అనేసి చెమటకు తడిసి ముద్దై క్షణం కూడా నిలవకుండా గదిలోకెళ్ళి తలుపేసుకున్నాడు వేగంగా కొట్టుకుంటున్న గుండెను అదుపులో పెట్టుకుంటూ.

* * *

లంగా, జాకెట్టు తీసుకొని లోపలికెళ్ళిన గుణవతి తన గదిలోకి వెళ్ళి తలుపేసుకుని ఆలోచనలలో పడింది. అతనేమిటో అంత అకస్మాత్తుగా వచ్చి ప్రేమిస్తున్నానని చెప్పి గదిలోకెళ్ళి తలుపేసుకున్నాడు. ఏమిటీ ప్రేమ? నమ్మ తగినదేనా? చూడ్డానికి మంచివాడుగానే వున్నాడు! అదేమిటోగానీ ఈ మగవాళ్ళంతా చూడ్డానికి మంచివాళ్ళుగానే కనిపిస్తారు. అందుకే చాలామంది ఆడవాళ్ళు శీలం కోల్పోయి, శిలాప్రతిమల్లా అయిపోతుంటారు. ఇంతకూ అతనేం ఉద్యోగం చేస్తున్నాడో? సంపాదన ఎంతో? గుణం, కులం, శీలం సరిపోతే సరా! సరైన సంబంధం కాకపోతే జీవితాంతం బాధ పడాలి. అతనివాళ్ళెవరో? ఎక్కడుంటున్నారో? అత్త, ఆడపడుచులు, తోడికోడళ్ళు వగైరాల విన్యాసాలెలా వుంటాయో? అన్నీ తెలుసుకోకుండా అడుగు ముందుకేస్తే ఇంకేమన్నా ఉందా? అయినా అవన్నీ అమ్మా నాన్నల బాధ్యత. వాళ్ళు బాగా ఆలోచిస్తారు. తాను మాత్రం ఒక్కటే కోరుకుంటుంది! అందమైన వాడు, తనను అర్థం చేసుకునేవాడు కావాలని ఆ రెండూ అతనిలో నిండుగానే ఉన్నట్లనిపిస్తోంది. మరింకెందుకాలస్యం? తనూ ప్రేమిస్తున్నట్లు చెప్తే పోలా? ప్రేమించడానికి ఈ కారణాలు మాత్రమే చాలా? ఇంకేం లేవా? ఈ రోజుల్లో ఏ పత్రిక తిరగేసినా, ఏ కథ చదివినా, ఏ నవల చదివినా, రేడియో, టీవీ, సినిమా వీటిని వేటిని విన్నా చూసినా, పెళ్ళి చేసుకునే అమ్మాయిలందరికీ కావాల్సింది ఆ ఒకే ఒక్కటి వుండాలి! అది అతని దగ్గర వుంటే తనూ నిజంగానే ప్రేమించి పెళ్ళి చేసుకుంటుంది. లేకుంటే లేదు. అది ఉందో లేదో అతని దగ్గర. ఎలా తెలుసుకోవడం. అదంటే కేవలం సంతాన ప్రాప్తి కలిగిస్తూ కాలరెగరేయడం లేదు. ఈ రోజుల్లో ప్రతి మగవాడికీ ఉండవలసిన మహత్తర లక్షణం. అది అతని దగ్గర ఉన్నదో లేదో పసిగడతాను. అది అతని దగ్గర ఉంటేనే అతని చేత పసుపుతాడు కట్టించుకుంటాను. అది లేకుండా పిచ్చి వేషాలు వేస్తే పళ్ళు రాలగొడతాను అనుకుంటూ ఆలోచిస్తూనే ఉండిపోయింది గుణవతి.

* * *

"ఏమయ్యా! గణపతీ! ఏవిటివాళ ఇంత పొద్దుపోయింది. ఏదేనీ సినిమాకు గానీ వెళ్ళావా?" తన గదివైపు వెళ్తున్న గణపతినుద్దేశించి అడిగారు కృష్ణావతారం గారు.

"అబ్బే లేదండీ! మాకు తెలిసిన బంధువొకాయన కనిపించి వాళ్ళింటికి తీసికెళ్ళాడు. బలవంతం చేస్తే వాళ్ళింట్లోనే భోజనం చేసి వస్తున్నా!" తడుముకోకుండా జరిగిన విషయం చెప్పాడు గణపతి.

"అలాగా! సరే! సరే! ఆఁ భోజనమంటే గుర్తొచ్చింది. ఎల్లుండి వినాయక చవితి కదా! మీ ఊరుగానీ వెళ్తున్నావా?" అడిగారు.

"లేదండీ! సంక్రాంతికేగా వెళ్ళొచ్చాను. పండుగ పండుగకూ ఊరెళ్ళాలంటే మాటలా?" అన్నాడు గణపతి.

"అవునవును. మనమేమో మధ్య తరగతి వాళ్ళం. మన దగ్గరేం మూలుగుతాయిలే మూటలు! ఏ పూటకాపూట ఎలాగోలా ఎవర్నీ అప్పడగకుండా, పప్పు కూడు దొరికితే చాలనుకునేవాళ్ళం!" నిట్టూర్చారు.

"సరే వస్తానండీ!" తన గదిలోకి వెళ్ళబోయాడు.

"ఆఁ ఆగాగు. నీతో చాలా సంగతులు మాట్లాడడమే కుదరటం లేదు. నీకు తీరిక లేదు. నాకు ఓపిక లేదు. సరే! ఆ గొడవంతా ఎందుకు కానీ నువ్వెలాగూ ఊరెళ్ళడం లేదు కనుక, పండుగ రోజున భోజనానికి మా ఇంటికి వచ్చెయ్. పూజ కూడా చేసుకుని మరీ భోం చేయొచ్చు" అన్నారు తన ఆహ్వానాన్ని తెలియచేస్తూ.

"ఆఁ ఎందుకులేండీ! మీకు శ్రమ. మా బంధువులింటికే రమ్మన్నారు. వెళ్తానండీ!" అన్నాడు బిడియంగా ఫేసు పెట్టి.

"ఇంకెప్పుడన్నా వెళ్ళొచ్చుగానీ ఈ సారికి మాత్రం కాదనకు. మొహమాట పడకుండా వచ్చేయ్!" అన్నారు బలవంతం చేస్తూ.

ఆయన బలవంతం చేస్తుంటే బాగోదని ఒప్పేసుకున్నాడు.

రూం చేరాడే గానీ నిద్ర పడితేగా! ఆ గుణవతిని ఎలా తన పట్ల ఆకర్షితురాలిని చేసుకోవాలా అని ఆలోచించసాగాడు. ఎలాగూ ఎల్లుండి వాళ్ళింట్లో భోజనానికి వెళ్తాడు గనుక మాటా మాటా కలపొచ్చు. ఆమె తల్లిదండ్రులకు తన పట్ల ఏమాత్రం అభిమానం ఉందో తెలుసుకోవచ్చు. ఆయన మాటి మాటికీ అంటున్న ఆ చాలా సంగతులు ఏమిటో తెలిసికోనూ వచ్చు అనుకుంటూ కమ్మని ఊహలతో కిమ్మనకుండా పడుకున్నాడు.

* * *

"అనుకున్నంతా అయింది. పండుగ ఎలాగోలా వెళ్ళిపోతుందనుకున్నాం. ఇప్పుడెలాగ!" రుక్మిణమ్మగారు కంగారుగా వసారాలోంచి అరుస్తుండగా కృష్ణావతారం గారు పరుగున వచ్చారు.

"చాపా, చెంబూ నా మొహాన పారేయండి. వెళ్ళి ఆ మూల కూర్చుంటాను. అమ్మాయి పక్కనే" అందామె.

కృష్ణావతారం గార్కి విషయం అర్థం కావడానికి ఎక్కువసేపు పట్టలేదు. నిన్ననే అమ్మాయి గుణవతి మూల కూర్చుంది. రుక్మిణమ్మ సందేహంగానే ఊగుతోంది కానీ

ఎలాగోలా పండుగ వెళ్ళదీసుకోవడం జరుగుతుందనుకున్నారు. దైవ నిర్ణయం. ఇప్పుడు తనేం చేయాలి? తనకు వంటేదో కొద్దిగా వచ్చు. పైగా పండుగ. పూజ చెయ్యాలి. వంటా చెయ్యాలి. దీనికి తోడు అతిథిని కూడా భోజనానికి పిలిచాను. ఎలాగబ్బా? అనుకోసాగారు.

"ఏమండోయ్! వడలకోసం మినప్పప్పు నానబోశాను. గ్రైండర్ చెడిపోయిందని మీకు తెలుసు. వినాయకుడికి కుడుములూ, పిండి వంటలూ వగైరాలన్నీ ఎలా చేస్తారో ఏమో! మనింట్లో వాళ్ళమైతే ఎలాగోలా ఏదో ఒకటి చేసుకుని ఎలాగోలా లాగించేయొచ్చు. ఆ అబ్బాయిని కూడా భోజానానికి పిలిచారు. ఏమనుకోవద్దని ఈ పూటకు వాళ్ళ బంధువులింటికే భోజనానికి వెళ్ళమనండి. మేం ఇద్దరం ఇంట్లోకి వచ్చాక ఓ ఆదివారం వచ్చి భోంచేసి వెళ్ళమనండి. అతను మాత్రం అర్థం చేసుకోలేనివాడు కాడు. ఏం పరవాలేదు. అలా చెప్పి రండి. ఈ దిక్కుమాలిన ముట్టు పొద్దుటే తగులడాలా?" అన్న రుక్మిణమ్మ గారి మాటలకు ఈ లోకంలోకి వచ్చారు కృష్ణావతారం గారు. ఆవిడ చెప్పింది బాగానే వుందనిపించింది. వెంటనే గణపతి దగ్గరకు పరుగున వెళ్ళాడు.

"గణపతీ! గణపతీ!" అన్న పిలుపుతో తలుపు తీసుకుని బయటకు వచ్చాడు గణపతి.

"ఆ! ఏమైందండీ!" ఆయన కంగారును చూసి అన్నాడు.

"ఆఁ ఏం లేదు. తల్లీ కూతుళ్ళిద్దరూ దూరం కూర్చున్నారు. మా వరకు మేం ఎలాగోలా తంటాలు పడతాం. పాపం నిన్ను ఇబ్బంది పెట్టమెందుకు? ఇవాళ్టికి మీ బంధువులింటికే వెళ్ళుబాబూ! ఏమనుకోవద్దు!! సలహాగా అన్నారు.

"అయ్యో! ఇప్పుడెలాగండీ! వాళ్ళకు రానని చెప్పాను. పరవాలేదులేండి. మరేంకంగారు పడకండి. క్షణంలో స్నానం చేసి వస్తాను. మీకు నా చేతనైనా సాయం చేస్తాను". అంటూ బాత్‌రూమ్ వైపు నడిచాడు గణపతి హడావిడిగా.

కృష్ణావతారం గార్కి ఏం మాట్లాడాలో పాలుపోక ఇంటివైపు నడిచాడు. మరికాసేపట్లోనే గణపతి స్నానం చేసి విభూతి పెట్టుకొని, మడి కట్టుకొని కృష్ణావతారం గారి వంటింట్లో వాలాడు. అతని వాలకాన్ని చూసి తెల్లబోయారు కృష్ణావతారం గారు.

✻ ✻ ✻

ఇంటాయన్ను వంటింటి చాయలకు రానీకుండా, ఆయన్ను పూజ ఏర్పాట్లను మాత్రమే చూసుకోమని చెప్పి పదిగంటలన్నా కాక మునుపే బ్రహ్మాండంగా వంట-పని పూర్తి చేశాడు గణపతి. ఇద్దరూ కలిసి ఏకబిగిన వినాయక వ్రత కల్పాన్ని ఆదరగొట్టి, ఆ తర్వాత ఇద్దరూ కలిసి భోజనం పని పట్టారు.

"ఆహా! ఓహో! వడలూ ఆవడలూ, పులిహోర, పాయసం, ఉండ్రాళ్లూ సాంబారూ, కూరలూ, పప్పూ ఒకటేమిటి గణపతి అన్నీ హై క్లాసుగా ఉన్నాయి" అన్నారు పొంగిపోతూ పొగుడుతూ కృష్ణావతారంగారు.

"ఇంకా ఇంకా తినాలనే అనిపిస్తోందేయ్. కాళీలేక ఆగిపోయా!" అని మళ్ళీ అన్నారు కూర్చున్న చోటి నుంచి భుక్తాయాసంతో లేవలేక.

"నిన్ను భోజనానికి పిలిచి ఇలాగు చేయించుకుని తినడం నాకేం నచ్చలేదు" అంటూనే ఉన్నారు.

"అలా ఏం అనుకోకండి. మనలో మనకు అలాంటి పట్టింపులేమిటండీ!" అంటూ తాంబూలం వేసుకొని తన రూమ్‌లోని వెళ్ళాడు గణపతి.

ఆ తరువాత తన భార్యకూ, కూతురుకూ విస్తళ్ళూ వేసి భోజనం వడ్డించారు కృష్ణావతారంగారు. ఆ పసందైన విందు భోజనానికి తల్లీ కూతుళ్ళిద్దరూ తబ్బిబ్బైపోయారు. తాము కూడా అలా చేయలేమనుకున్నారు. మారు వడ్డించుకొని మరీ భోం చేశారు.

"ఆహా! ఏం వంట? ఏంట? ఏంత బాగా చేశాడండీ! ఆడవాళ్ళం మేం కూడా ఇంత ఇదిగా వండలేం సుమండీ!" అన్నారు రుక్మిణిగారు.

"నాన్నా! వంట వండర్ ఫుల్!" అంది గుణవతి.

భోజనాలయ్యాక అందరూ సాయంత్రం దాకా సొమ్మసిల్లి నిద్రపోయారు.

గణపతిని ఆ రాత్రికి కూడా భోజనానికి రమ్మని చెప్పారు కృష్ణావతారంగారు. మొహమాట పడుతున్న వాడిలా ఫోజు పెట్టి ఆ రాత్రికి కూడా వెళ్ళాడు. మిగతా రెండు రోజులు కూడా ఆయన వద్దని వారిస్తున్న కూడా వెళ్ళి వండి వార్చి వచ్చాడు గణపతి.

✻ ✻ ✻

ఒకనాటి శుభసమయంలో కృష్ణావతారంగారూ, రుక్మిణిగారూ గణపతి గదిలోకి వచ్చి వాళ్ళే చాపపరుచుకుని కూర్చున్నారు. ఆకస్మికంగా వాళ్ళరాకను గమనించిన గణపతి అయోమయంలో పడ్డాడు.

"గణపతీ! ఎవిటలా ఇద్దరూ వచ్చారని ఆశ్చర్యపోతున్నావా?" అంటూ సంభాషణ కదిపారు కృష్ణావతారంగారూ.

"అబ్బే ఏం లేదండీ! చెప్పండి" కుతూహలంగా అడిగాడు గణపతి.

"నీతో ఎన్నాళ్లనుంచో అన్నీ సంగతులూ మాట్లాడాలనుందని చెబుతూ వచ్చాను. ఇప్పుడు చెబుతున్నాను. మమ్మల్ని నువ్వే కాపాడాలి. మా అమ్మాయికి ఇప్పటికే చాలా సంబంధాలు చూశాం. ఒక్కటీ మా అమ్మాయికి నచ్చలేదు." అంటూ ఆపారు కృష్ణావతారంగారూ.

"దాందేముంది లేండి. ఎవరి టేస్టు వాళ్ళది"

## జాక్‌పాట్

కరీనా ఫర్దీన్‌ఖాన్‌తో నటించిన 'ఖుషీ', ఐశ్వర్య అర్జున్ రామ్‌పాల్‌తో నటించిన 'దిల్‌కా రిష్తా', వివేక్ ఓబెరాయ్‌తో రాణీముఖర్జీ నటించిన 'సాథియా' చిత్రాలు మూడు ఒకేసారి రిలీజ్ అవడానికి సిద్ధంగా ఉన్నాయి. ఈ మూడు చిత్రాల్లో నటించిన ముద్దు గుమ్మల చిత్రాల్లో ఎవరి చిత్రం హిట్ అయితే వాళ్ళు జాక్ పాట్ కొట్టినట్లు అవుతుందని, ఆ అద్భుత అవకాశం ఎవరికి దక్కుతుందా అని బాలీవుడ్ ప్రేక్షకులతో పాటు సినీ ఇండస్ట్రీలోని నిర్మాతలు, దర్శకులు కూడా ఆతృతగా ఎదురుచూస్తున్నారు.



# ఆడవాళ్లూ మీకు జోహార్లు

కాకాని కమల

## నేటి మహిళ

భార్య చదువుకోకపోతే పల్లెటూరి మొద్దు అంటారు. బాగా చదువుకుంటే ఈర్ష్యపడతారు. చీటికి మాటికి చదువుకున్నానన్న అహం అని ఎత్తి పొడుస్తారు. అందంగా వుంటే అనుమానిస్తారు. అందంగా లేకపోతే వేరే స్త్రీలతో వ్యవహారం నడుపుతారు. నవ్వు అందంగా వుంటే నేను బయటికి ఎందుకు చూస్తాను అని సొడ్డు చేస్తారు. భార్యకి సంపాదన లేకపోతే నాలుగు డబ్బులు సంపాదించటం రాదా అంటారు. మంచి ఉద్యోగం చేస్తే చూడలేక కళ్ళు కుట్టుకుంటారు.ఇది మగవాడి మనస్తత్వం తీరు. అందుకే నేను ఎంత చదివి గొప్ప ఉద్యోగాలు పదవులు నిర్వహిస్తున్నా సంసారంలో అశాంతితో ఎందరో మహిళలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. మరి కొందరు ధైర్యంగా పరిస్థితుల్ని ఎదిరించి బయట పడుతున్నారు.

సుమతి వయస్సు 40 సంవత్సరాలు. సిటీబీగా పనిచేస్తోంది. వెంకటస్వామి అనే పూజారి, తనకి భార్య చనిపోయి నల్గురు పిల్లలున్నా సంగతి దాచిపెట్టి, మోసంతో సుమతిని పెళ్ళి చేసుకున్నాడు. పెళ్ళి అయిన తరువాత భర్త నిజరూపంబయటపడింది. మొదట్లో గొడవ పడినా తరువాత చేసేది లేక సర్దుకుని ఆ నల్గురు పిల్లల్ని తనే పోషించి పెద్ద చేసింది. ఒక అమ్మాయికి పెళ్ళి కూడా చేసింది. ఇంత చేసినా వెంకటస్వామి భార్యని అనుమానించటం, వేధించటం చేసేవాడు. ఆర్థికంగా తన కాళ్ళ మీద తను నిలబడి భర్తను, కుటుంబాన్ని తనే పోషిస్తూ కూడా భర్త దౌర్జన్యాలకు మౌనంగా భరిస్తూ వచ్చింది. చివరికి వెంకటస్వామి సుమతి ఆఫీసుకి వచ్చి అందరి ఎదుట ఆమెను చెప్పుతో కొట్టి, నానా దుర్భాషలాడాడు. ఆ అవమానాన్ని భరించలేక సుమతి నేరుగా 'చేయూత' మహిళా ఐక్యవేదిక ఆఫీసుకి వచ్చి ఇక తన భర్తను తనే మాత్రం భరించలేనని, తనకి విడాకులు ఇప్పించాలని, అంతవరకూ భర్త నుంచి రక్షణ కల్పించమని కోరింది.

సుమతిని వేధిస్తే పర్యవసానం తీవ్రంగా ఉంటుందని వెంకటస్వామికి 'చేయూత' మహిళా వేదిక ఘాటుగా ఉత్తరం రాసింది. కోర్టులో విడాకుల కోసం సుమతి దరఖాస్తు చేసుకుంది. అవును మరి సుమతి కుష్టురోగి భర్తని తల మీద మోసిన ఆనాటి సుమతి కాదు. బుద్ధి, జ్ఞానం, తెలివి తేటలు వున్న ఈ కాలం 'సు'మతి నేటి మహిళా రత్నం.

❋



---

అన్నాడు గణపతి.

"ఇంతకూ కారణం ఏమిటో తెల్సా. వాళ్ళలో మా అమ్మాయికి కావాల్సిన మగలక్షణం లేకపోవడమే. అలా అంటే వాళ్ళంతా మగవాళ్ళు కారేమోననుకొనేవ్. అలాంటిందేంకాదు" అంటూ ఆపారు కృష్ణావతారంగారు.

"ఏముందిలే బాబూ! కాలం మారింది కాలంతో పాటు మగపిల్లల్లోనూ, ఆడపిల్లల్లోనూ చాలా మార్పులు వచ్చాయి కదా!" తనూ ఏం మాట్లాడకపోతే. బాగోదన్నట్లు అన్నారు రుక్మిణిగారు.

"పురుషాధిక్యతను అడ్డుకునేందుకు పురుషుల్లో అవసరమైన ఆడలక్షణాలు కొన్ని అవసరమని కోరుకునే స్త్రీలు ఈనాడు అధిక సంఖ్యలో దర్శనమిస్తున్నారు. వంటా, వార్పూ, పిల్లల పోషణ, ఇల్లు దిద్దుకుపోవడం వంటి లక్షణాలున్న అబ్బాయినే ఎక్కువగా నేటి అమ్మాయిలు కోరుకుంటున్నారని చాలామంది అంటున్నారు. అబ్బాయిలు కూడా ఈ మార్పును ఆనందిస్తూ అభినందిస్తూ ఆహ్వానిస్తూ ఎక్కడ లేని ఒయ్యారన్నీ ఒలకబోస్తున్నారని ఒక సర్వేలో కూడా తేలిందని మా అమ్మాయి స్నేహితురాళ్ళు కూడా అన్నారట. వాళ్ళంతా అటువంటి లక్షణాలున్న అబ్బాయిలే ఏరికోరి చేసుకుంటున్నారట. అందుకని మా అమ్మాయి కూడా ఇన్నాళ్ళు అటువంటి మగ లక్షణం ఉన్న అబ్బాయి కోసమే ఎదురుచూసింది. ఆ లక్షణం నీలో కనిపించింది. ఈ మూడు రోజుల్లో నిన్ను ఎంతగానో అర్థం చేసుకుంది. ఆరాధిస్తోంది. నీ వంట అమృతం అని పదే పదే అంటోంది. నిన్ను తప్ప ఎవర్నీ చేసుకోనని మాకు చెప్పింది. అందుకే నీ అభిప్రాయం కూడా తెలుసుకోవాలని వచ్చాం. ఎలాగైనా నువ్వు ఒప్పుకుంటావని ఆశిస్తాను" అన్నాడు ఊపిరి పీల్చుకొని వదిలి.

"అవును బాబూ! నువ్విక ఏ మాత్రం కాదనకు. మా అమ్మాయి గుణవతిని నీకిచ్చి వివాహం చేయాలని నిర్ణయించుకున్నాం. పాపం ఈ రెండు రోజులూ ఆఫీసుకు సెలవు పెట్టి మరి వచ్చి వండి వార్చావ్. వంట చేయడమే కాదు. వంటిల్లు కడిగి, ఎంతో చక్కగా సర్దిపెట్టావ్. నీలో ఈనాడు ఉండాల్సిన మగలక్షణం సలక్షణంగా కొట్టొచ్చినట్లు కనబడింది. అందుకే మా అమ్మాయి నిన్నే కోరుకుంటోంది. కాదనకు నాయనా" అన్నారు రుక్మిణమ్మగారు ప్రాధేయపడుతున్నట్లుగా.

"బాగా ఆలోచించుకొని, మీవాళ్ళకు కూడా తెలియపర్చి, నీ నిర్ణయాన్ని సాధ్యమైనంత త్వరగా చెప్పు బాబూ!" అంటూ లేచారు కృష్ణావతారం గారు. రుక్మిణమ్మ గారు ఆయన్ను అనుసరించింది.

"అలాగేనండీ!" అన్నాడు గణపతి.

వాళ్ళు వెళ్ళిపోయారు.

తిరిగి ఆలోచనలో పడ్డాడు గణపతి. గుణవతి తనని నిజంగానే ప్రేమిస్తోందన్నమాట. అని పొంగిపోయినంతసేపు పట్టలేదు. నా వంట చూసి లొట్టలేస్తున్న వీళ్ళూ, వీళ్ళమ్మాయి తాను కేటరింగ్‌లో పని చేస్తున్న వంట వాడినని వీళ్ళకు తెలిస్తే, నాతో సంబంధాన్ని ఒప్పుకుంటారా అన్న ఆలోచన కలగడంతో అతనిలోని ఉత్సాహం నీరు గారిపోయింది. అల్లుణ్ణి చేసుకుంటారో? అట్లకాడ తిరిగేస్తారో! అన్న ఆలోచనతో అల్లకల్లోలం అయిపోయాడు వంట గణపతి. మగలక్షణం అంటే ఇదేనా?

❋